క్లుప్తంగా

మార్పు మన నుంచే మొదలవ్వాలి

మంచిర్యాలక్రైం: సమాజంలో మార్పు మన నుంచే మొదలవ్వాలని స్థానిక ఎస్సై తైసినొద్దీన్ అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అండాలమ్మ కాలనీలో శనివారం పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

పౌర హక్కులపై అవగాహన

దండేపల్లి: పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కుందారపు ప్రసాద్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొండాపూర్‌లో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, యువకులకు పౌరహక్కులపై ఎస్సై అవగాహన కల్పించాలరు. హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

చెన్నూర్‌రూరల్: మండలంలోని ఆస్నాద, పొక్కూరు, బీరెల్లి, కొమ్మెర, కిష్టంపేట, సోమనపల్లి తదితర గ్రామాల్లో వరి కోతలు ముమ్మరమయ్యాయి. రైతులు కొన్ని చోట్ల ఇప్పటికే వరి కోసి ధాన్యాన్ని కల్లాలు, కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసి ఉంచారు. ఇప్పటికీ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గాలిదుమారాలు, అకాల వర్షాలు కురుస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకుని త్వరగా కొనుగోళ్లను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

అలరించిన పద్య పఠనం

మంచిర్యాలఅర్బన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జిల్లా సాహితి సంరక్షణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు వామన్‌రావు తెలుగు భాషా గొప్పదనం.. చదువు ప్రాధాన్యతపై అనేక పద్యాలు, పాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కవితలను గేయాలను ఆలపించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్వర్ధన్ మాట్లాడుతూ యువత సాహిత్య చైతన్యం పెంపొందించడానికి సాహితి సంరక్షణ సమితి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో వామన్‌రావును సత్కరించారు. విద్యార్థులు రోహిత, భవాని, నాగరాణి, రజిత, సంతోష్, ఉదయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సేవా పురస్కారం అందజేత



అవార్డు అందుకుంటున్న ప్రకాశం

లక్సెట్టిపేట: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన రెడ్డిమల్ల ప్రకాశంకు ప్రశంసా పత్రం అందజేశారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు అందించినందుకు ఈ అవార్డును సంస్థ చైర్మన్ గొల్లబోయిన అంబేద్కర్ అందించినట్లు తెలిపారు.

నేడు దళిత శక్తిపాదయాత్ర ముగింపు సభ

జైపూర్: దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన 10,000కిలో మీటర్ల పాదయాత్ర ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే సభను విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రాం జైపూర్ మండల కన్వీనర్ జలంపల్లి వెంకటేశ్ కోరారు. రాష్ట్రంలో 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారం కోసం చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే సభకు అన్నివర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాకా కలేల్కర్ కమిషన్ నివేదిక అమలు చేయాలి

పాతమంచిర్యాల: కాకా కలేల్కర్ కమిషన్ నివేదిక అమలు చేయాలని బీసీసంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ కులాల ప్రజల స్థితిగతులు అధ్యయనం కోసం కాకా కలేలకర్ కమిషన్‌ను 1953లో అప్పటి జనతా ప్రభుత్వం నియమించిందని తెలిపారు. 2399 కులాలు అత్యంత వెనుకబడిన స్థితిలో ఉన్నాయని కమిషన్ నివేదించిందని తెలిపారు. దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు వంగల దయానంద్, జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి గద్దం సతీష్, నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

వంగిన స్తంభాలు... వేలాడుతున్న తీగలు



పొక్కూరు సమీపంలో పంట పొలాల వద్ద పక్కకు వంగిన విద్యుత్ స్తంభం, వేలాడుతున్న తీగలు



ఆస్నాద గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వంగిన విద్యుత్ స్తంభం



ఆస్నాద సమీపంలో పంట పొలాల్లో వంగిన విద్యుత్ స్తంభం



పొక్కూరులో ఇంటిపైనే 11కేవీ విద్యుత్ తీగలు

చెన్నూర్‌రూరల్: పక్కకు వంగిన విద్యుత్ స్తంభాలు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంట పొలాలతో పాటు గ్రామాల్లో కూడా పరిస్థితి. మండలంలోని దుగ్నెపల్లి, ఆస్నాద, పొక్కూరు, ఒత్కులపల్లి తదితర గ్రామాల్లో పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు ఒక పక్కకు వంగి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ప్రస్తుతం రైతులు యాసంగి కోతలు, వేసవి దుక్కులు దున్నించే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. గాలిదుమారాలకు వంగి ఉన్న విద్యుత్ స్తంభాలు కింద పడితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదు. కొన్ని చోట్ల రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు అలాగే ఇళ్ల మధ్యలో 11కేవీ విద్యుత్ తీగలు ఇళ్ల పైకప్పును తాకట్టు ఉన్నాయి. గత ఏడాది వేసవికాలంలో గాలిదుమరాలకు పంట పొలాల్లో విద్యుత్ తీగలు తెగి పడి చెన్నూర్, భీమారం మండలాల్లో పశువులు మృత్యువాత పడ్డాయి. మూగజీవాలతో పాటు రైతులకు, ప్రజలకు కూడా ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంపై ట్రాన్స్‌కో ఏఈ భాస్కర్‌ను సంప్రదించగా కొన్ని గ్రామాల్లో స్తంభాలు సరిచేశామని, మరికొన్ని గ్రామాల్లో చేయాల్సి ఉందని, త్వరలో చేస్తామని చెబుతున్నారు.

జేపీఎస్‌ల డిమాండ్లు నెరవేర్చాలి



మంచిర్యాలలో జేపీఎస్, ఓపీఎస్‌ల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



దండేపల్లి: జేపీఎస్‌లకు కాంగ్రెస్ మద్దతు..



వేమనపల్లి: రక్తదానం చేసిన పంచాయతీ కార్యదర్శి



కాసిపేటలో..

మంచిర్యాలరూరల్(హాజీపూర్): తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ మంచిర్యాల ఐబీ చౌరస్తాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక దీక్ష రెండో రోజుకు చేరుకుంది. జిల్లాలోని హాజీపూర్, నెన్నెల, కన్నెపల్లి, బెల్లంపల్లి, తాండూరు, లక్సెట్టిపేట, జైపూర్, భీమారం మండలాలకు చెందిన జేపీఎస్, ఓపీఎస్‌లు దీక్షలో కూర్చుని న్యాయం చేయాలంటూ ప్ల కార్డులతో నినదించారు. ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం త్వరలోనే శుభవార్త చెబుతుందని తెలిపారు. జేపీఎస్, ఓపీఎస్‌లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

సీనియర్ కార్యదర్శుల సంఘీభావం

చెన్నూర్‌రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చెన్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవదిక సమ్మె శనివారంతో రెండో రోజుకు చేరుకుంది. జేపీఎస్‌లకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు.

కాంగ్రెస్ మద్దతు..

దండేపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కంది సతీష్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. జేపీఎస్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు.

భీమినిలో..

భీమిని: మండలంలో బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు కొయ్యల ఏమాజీ మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, బీజేపీ సీనియర్ నాయకులు అజ్మీర శ్రీనివాస్, వెంకటేష్, సాయికుమార్, రాజలింగు పాల్గొన్నారు.

సమ్మెలో సైతం రక్తదానం

వేమనపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా), రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజ్‌కుమార్ రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. నిరవధిక సమ్మెలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు సిరాజ్, సుదర్శన్‌లు సైతం రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తదానం చేశారు.



చెన్నూర్‌లో..



భీమిని: మద్దతు ప్రకటిస్తున్న బీజేపీ నాయకులు

కాసిపేట: మండలంలో సమ్మెకు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సఫాట్ శంకర్ మద్దతు ప్రకటించారు. జేపీఎస్‌ల నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి పూలమాలలు వేసి మద్దతు తెలిపారు.

పోస్టాఫీస్ సేవలు ప్రారంభం



సిబ్బందితో అసిస్టెంట్ సూపరింటెండెంట్

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేటలో శనివారం నూతన పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశారు. ఈ పోస్టాఫీస్‌ను సర్పంచ్ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రామారావు, సర్పంచ్ సత్తన్నతో కలిసి ప్రారంభించారు. మారుమూల గ్రామాలకు పోస్టాఫీస్ సేవలు అందించడానికి బ్యాంకింగ్ సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండడానికే ఈ పోస్టాఫీస్‌ను ప్రారంభించామన్నారు.

తిరుమలపూర్‌లో..

కాసిపేట: మండలంలోని తిరుమలపూర్‌లో శనివారం అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ రామారావు నూతన బ్రాంచి పోస్టాఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు పోస్టాఫీస్ సేవలు అందించడం, ప్రజలకు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం లేకుండా ఉండేందుకు పోస్టాఫీస్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. పోస్టాఫీస్ సేవలు ఆదివాసీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత హన్మంతు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నూతన నియామకం

పాతమంచిర్యాల: మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన సుదమళ్ల అశోక్‌తేజను నియమించినట్లు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ తేజ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సన్మానం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో పలు గనులపై, డిపార్టుమెంట్లలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను యాజమాన్యం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికింది. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం వద్ద రిటైర్డ్ అయిన ఏరియా ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు, జూనియర్ అసిస్టెంట్ కే సుబ్రమణ్యేశ్వర్ రావు, డెప్యూటీ సూపరింటెండెంట్‌లు సాదుల సత్యనారాయణ, కే వివేకర్, జనరల్ మజ్దూర్ జరీనాబేలను జీఎం బీ సంజీవరెడ్డి ఘనంగా శాలువతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అధికారులు సంఘం ఏరియా అధ్యక్షుడు అబ్దుల్‌ఖాధీర్, డీజీఎం (పర్సనల్) అరవింద్‌రావు, డీజీఎం(ఐఈడీ) చిరంజీవి, ఫిట్ సెక్రెటరీ పీవీ రావు పాల్గొన్నారు.

ఆర్కే 7 గనిపై రిటైర్డ్ అయిన వలసని మల్లయ్యను గని మేనేజర్ సాయిప్రసాద్‌ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కంపెనీ నుంచి ఆయనకు చెల్లించే టర్మినల్ బెనిఫిట్ చెక్కులను అందించారు.



త్యాగరాజును సన్మానిస్తున్న జీఎం సంజీవరెడ్డి

ఆర్కే న్యూటెక్ గనిపై హాలర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న రాజయ్యను ఏరియా ఎస్‌ఓటూజీఎం స్వామిరాజు సన్మానించారు.

ఎస్సార్పీ 3 గనిలో రిటైర్డ్ అయిన ఉప్పరి చంద్రయ్య, కొట్టె రాజయ్యలు అనె సీనియర్ మైనింగ్ సర్దార్లను గని మేనేజర్ సంతోశ్‌కుమార్ వీడ్కోలు పలికారు.

సాదాసీదాగా మున్సిపల్ సమావేశం

మంచిర్యాలక్రైం: సాదాసీదాగా మున్సిపల్ సమావేశాన్ని చైర్మన్ పెంట రాజయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటగా ఏజెండా అంశాలను చదివి వినిపించారు. 36 ఏజెండా అంశాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్లు ఇటీవల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ట్రాఫిక్ అంతరాయంపై చర్చించారు. వెంకటేశ్వర టాకీస్ చౌరస్తా నుంచి బెల్లంపెల్లి చౌరస్తా వరకు మధ్యలో యూ టర్న్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ చైర్మన్ ముకేష్‌గౌడ్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మేనేజర్ విజయ్‌కుమార్, ఎంఈ మధూకర్, ఏఈ రాజేందర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజయ్య

అభివృద్ధి పనులకు తీర్మానం

శ్రీరాంపూర్: నస్పూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో సాదాసీదాగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ టి. రమేశ్, అధికారులతో పాటు పాలక, ప్రతిపక్ష సభ్యులు హాజరయ్యారు. మొత్తం 39అంశాలను కౌన్సిల్‌లో చర్చించారు. ఈ అభివృద్ధి పనులకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మంచిర్యాల నుంచి జీఎం కార్యాలయం వరకు చేసిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సీసీసీ కార్నర్, శ్రీరాంపూర్ బస్టాండ్‌ల వద్ద కూడళ్లను ఆధునీకరించి అభివృద్ధి చేయడం, డివైడర్ల మధ్య గ్రీనరీ ఏర్పాటు తదితర పనులు చేయడానికి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సతీశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి

లక్సెట్టిపేట: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పై చదువుల కోసం కాంపిటేటివ్ పరీక్షలు రాయాలని, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త పాటి బండ్ల శ్రీ రామ మూర్తి, నాయకులు చెట్ల రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

మొక్కజొన్నకు మద్దతు ధర

దండేపల్లి: మొక్కజొన్నకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. దండేపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని డీసీఎమ్మెఎస్ చైర్మన్ తిప్పని లింగయ్యతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ఎద్దడి దృశ్య చాలా మంది రైతులు ప్రస్తుత యాసంగిలో మొక్కజొన్న పంటను సాగు చేశారని, దీంతో వారికి కూడా గిట్టుబాటు ధర అందించడం కోసం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ రాజన్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సత్యం, నాయకులు శ్రీనివాసరెడ్డి, రాజేందర్, రాంచందర్, మహేష్, లక్ష్మణ్, తిరుపతి పాల్గొన్నారు.



దండేపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే..

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఐబీ చౌరస్తాలో శ్రీహర్ష విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో నడిపెల్లి చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ నడిపెల్లి విజిత్‌రావు, శ్రీహర్ష విద్యాసంస్థల చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్ల శంకర్, స్థానిక కౌన్సిలర్ జగ్గరి సుమతి సంజీవ్, మున్నూర్ కాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గోంగళి శంకర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎండీ ఖాజామియా, కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో పంపిణీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

దివాకరన్న పెరుగన్నం ప్రారంభం

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో శనివారం నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివకరన్న పెరుగన్నం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావ్ ప్రారంభించారు. ప్రజల ఆకలి, దాహం తీర్చేందుకు పెరుగన్నం, చల్లని నీరు ప్రతి ఏట ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నడిపెల్లి విజిత్‌కుమార్ పాల్గొన్నారు.

నాగమణికి అభినేత్రి పురస్కారం



అవార్డుతో నాగమణి

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన కూచిపూడి కళాకారిణి వలభనేని నాగమణికి శుక్రవారం రాత్రి అభినేత్రి పురస్కారం అందుకున్నారు. సేవ్ కూచిపూడి ఆరిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కూచిపూడి గ్రామంలో సిద్దేంద్రయోగి కళాపీఠం అభినేత్రి పురస్కారం అందజేసింది. సినీనటి మంజుభార్గవి, అసోసియేషన్ అధ్యక్షురాలు భావన చేతుల మీదుగా నాగమణి పురస్కారాన్ని అందుకున్నట్లు స్నేహ ఫౌండేషన్ నిర్వహకురాలు చిదానందకుమారి తెలిపారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

చెన్నూర్‌రూరల్: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆస్నాద గ్రామంలోని రైతు వేదికలో శనివారం రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో కవిత రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. రైతులకు మట్టి పరీక్షల ప్రాముఖ్యత, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతపై, భాస్వరం కరిగించే బ్యాక్టీరియా, వరిలో నాణ్యత ప్రమాణాలపై, ఆయిల్‌ఫాం సాగు విధానం, సేంద్రియ ఎరువులను వాడాలని తెలియజేశారు. అలాగే రైతులు ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులు, మందులు కొనుగోలు చేసిన సమయంలో తప్పకుండా రసీదు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. అనంతరం అంగ్రాజ్‌పల్లిలో సాగు చేస్తున్న యాసంగి పత్తిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వనదేవి, రాజశేఖర్, సాగర్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో కవిత

సంతలో చలివేంద్రం

తాండూర్: మండల కేంద్రం ఐబీ వారసంతలో శనివారం చలివేంద్రం ప్రారంభమైంది. కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని జెడ్పీటీసీ బానయ్యతో కలిసి సర్పంచ్ రజిత ప్రారంభించారు.